# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 270
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
జూలై 31, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## బాలుడి గొంతు కోసిన దుండగులు

- మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఘటన
- ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న ఏడేళ్ల బాలుడిపై కత్తితో దాడి
- మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స



# గుడ్ న్యూస్..

## అంబేద్కర్ నగర్ డబుల్ ఇళ్లకు లైన్ క్లియర్

- ఏడు సంవత్సరాల తర్వాత మోక్షం
- 37 బ్లాకులు 592 ఇండ్ల నిర్మాణం
- ఆగస్టు 5న కేటాయింపులు
- పిచ్చి మొక్కలు తొలగించిన బల్దియా సిబ్బంది
- అర్హులకు దక్కేనా అన్న అనుమానం?

వివరాలు 2లో..



హనుమకొండలోని అంబేద్కర్ నగర్ గుడిసెవాసుల కల నెరవేరబోతోంది. కండ్ల ముందు పూర్తయిన ఇండ్లు కనిపిస్తున్నా వాటిని పొందలేక ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు త్వరలోనే డబుల్ బెడ్ రూం సొంతం కానుంది. దీంతో ఇంతకాలం సొంతింటి కోసం ఎదురు చూసి..చూసి విసిగిపోయిన గుడిసెవాసుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. బాలసముద్రం పరిధి 1066 సర్వే నంబర్ లోని 13 ఎకరాల శిఖం భూమిలో కొంత భాగాన్ని విద్యుత్ శాఖకు, మరికొంత భాగాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించగా మిగిలిన స్థలంలో 37 బ్లాకుల్లో 16 ప్లాట్ల చొప్పన మొత్తం 592 ఇండ్ల నిర్మాణాన్ని 2018లోనే పూర్తి చేసినా కేటాయింపులు జరుగలేదు. దీంతో ఏడేళ్లు డబుల్ బెడ్ రూంలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బలవంతంగా గృహ ప్రవేశం చేసేందుకు గుడిసెవాసులు ప్రయత్నించగా అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. త్వరలోనే అర్హులకు కేటాయిస్తామంటూ హామీ ఇచ్చారు. చెప్పినట్లుగానే డబుల్ బెడ్ రూంల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ఇండ్ల చుట్టూ గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలను బల్దియా సిబ్బంది గురువారం తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. దీంతో ఆగస్ట్ 5న ఇండ్ల కేటాయింపు జరుగుతుందంటూ ప్రచారం సాగుతోంది. అయితే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అర్హులకు దక్కేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

- వరంగల్ వాయిస్, హనుమకొండ



8లో..

## ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్

- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం
- అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సదయ్య



8లో..

## స్మార్ట్ సిటీ మిషన్ విస్తరణ లేదు

ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు సమాధానం చెప్పిన కేంద్రం




2లో..

## మెరుగైన నైపుణ్యానికి డ్యూటీ మీట్

- తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్త్
- మామునూర్ పీటీసీ వేదికగా నిర్వహణ


Happy Birthday



కోటి కాంతుల చిరునవ్వులతో..
భగవంతుడు నీకు నిండు
నూరేళ్ల ఆయుష్షు ఇవ్వాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ
మా ప్రియ మిత్రుడు
లింగాల మధుకర్ కు
పుట్టిన రోజు శుభాకాంక్షలు

మిత్రులు:



దామెర్పుల నాగరాజు, పెంట రాజు, రుద్రారపు అనిల్, పాటి హరీష్

# గుడ్ న్యూస్..



- అంబేద్కర్ నగర్ డబుల్ ఇళ్లకు లైన్ క్లియర్
- ఏడు సంవత్సరాల తర్వాత మోక్షం
- 37 బ్లాకులు 592 ఇండ్ల నిర్మాణం
- ఆగస్టు 5న కేటాయింపులు
- పిచ్చి మొక్కలు తొలగించిన బల్దియా సిబ్బంది
- అర్హులకు దక్కేనా అన్న అనుమానం?

**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ మొదటి సారి వరంగల్ లో 2015లో పర్యటించారు. మూడు రోజుల పాటు ఇక్కడే బస చేసి స్లమ్ ఏరియాల్లో పర్యటించారు. గుడిసెలన్నీ తొలగించి అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. బాలసముద్రం పరిధిలోని 1066 సర్వే నంబర్ శిఖం భూమిలో గుడిసెలు వేసుకుని దుర్భర జీవనం గడుపుతున్న అంబేద్కర్ నగర్, జితేంద్రనగర్ వాసులందరికీ ఇండ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తీసుకుంటానంటూ చెప్పారు. ఆయన హామీతో రెండు కాలనీల్లో నివాసముంటున్న 600 కుటుంబాలు స్థలాన్ని ఖాళీ చేశారు. కొందరు ఇతర ప్రాంతాల్లో కిరాయికి నివాసముంటుండగా, మిగిలినవారంతా పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు.

### 2018 ఎన్నికలకు ముందే..

కేసీఆర్ హామీ మేరకు అంబేద్కర్ నగర్ లో బహుళ అంతస్తుల నిర్మాణాలు మంజూరయ్యాయి. మొత్తం 37 బ్లాకుల్లో ఒక్కో బ్లాకులో 16 ప్లాట్ల చొప్పున 592 ఇండ్ల నిర్మాణం చేపట్టారు. 2018 ఎన్నికలకు ముందే నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామంటూ ఆశ చూపారు. తర్వాత ఎన్నికల కోడ్ ను సాకుగా చూపి లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు చేయలేదు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇండ్ల పంపిణీ జరుగలేదు. బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలూ అప్పుడూ..ఇప్పుడూ అంటూ ఇండ్ల కేటాయింపును దాటవేస్తూ వచ్చారు. గుడిసెవాసులు ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా స్పందించేవారే కరువయ్యారు.



### హడావిడిగా కేటాయింపు..

ఏప్రిల్ 20, 2022 న వరంగల్ సిటీకి వచ్చిన అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గుడిసెవాసుల్లో ఆరుగురికి ఇండ్లు కేటాయిస్తూ ఆర్డర్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. మిగతా వాళ్లకు లోకల్ లీడర్లు ఇస్తారని చెప్పి వెళ్లిపోయారు. తర్వాత ఏ ఒక్కరికీ అలాట్ మెంట్ కాపీలను అందజేయలేదు. ఆర్డర్ కాపీ పొందిన వారినుంచి కూడా తిరిగి తీసుకున్నారు. వారిని ఇండ్లలోకి అనుమతించలేదు. దీంతో అప్పట్లో గుడిసెవాసులంతా ఆందోళనకు దిగారు.

### అమ్ముకున్నట్లు ప్రచారం..

బీఆర్ఎస్ నాయకులు పలువురు డబుల్ బెడ్ రూంలను అమ్ముకున్నట్లు ప్రచారం సాగింది. ఒక్కో ఇంటికి లక్ష నుంచి మూడు లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. దీంతో అది తేనె తుట్టెలా మారిందని, దానిని కదిపితే బీఆర్ఎస్ పార్టీలో ప్రకంపణలు తప్పవని భావించిన నేతలు లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ముందుకు రాలేదన్న ఆరోపణలున్నాయి.

### ఆగస్టు 5న కేటాయింపు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో విసిగిపోయిన గుడిసెవాసులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇటీవల మూకుమ్మడిగా ఇండ్లను ఆక్రమించుకునేందుకు యత్నించారు. డబుల్ బెడ్ రూంలకు వేసిన తాళాలను పగులగొట్టే ప్రయత్నం చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, అధికారులు వారి ప్రయత్నాలను నిలిపివేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఇండ్ల కేటాయింపు జరిగేలా చూస్తామంతూ హామీ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకురావడంతో కేటాయింపులకు రంగం సిద్ధమైంది. ఆగస్టు 5న అర్హులకు ఇండ్లు కేటాయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు.

### క్లీన్ అండ్ గ్రీన్..

బల్దియా సిబ్బంది గురువారం పెద్దఎత్తున చేరుకొని పిచ్చి మొక్కలను తొలగించారు. దట్టమైన అడవిని తలపించే ఈ ప్రాంతాన్ని క్లీన్ చేశారు. రహదారులను శుభ్రం చేశారు. భవన సముదాయాలపైకి పాకిన పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో బల్దియా సానిటేషన్ సిబ్బందితోపాటు, ప్రజారోగ్య అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

### అర్హులకు దక్కేనా..?

అయితే అర్హులకు డబుల్ బెడ్ రూం దక్కేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆ పార్టీకి చెందిన వారికే అప్పట్లో ఇండ్లు కేటాయిస్తారన్న ప్రచారం సాగింది. దీంతో గుడిసెవాసుల్లో అధిక శాంతం గులాబీ జెండాను కప్పుకున్నారు. దీనికితోడు కొందరు బీఆర్ఎస్ పేరు చెప్పుకొని పుట్నాలు, బెల్లంలాగా అమ్ముకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అయితే అప్పుడు డబుల్ బెడ్ రూం నిర్మాణాలకోసం తమ గుడిసెలకు ఖాళీ చేసిన 600 మందికి తిరిగి డబుల్ బెడ్ రూం కేటాయిస్తారా లేక కాంగ్రెస్ జెండా పట్టుకున్న వారికి ప్రాధాన్యం కల్పిస్తారా అన్న అనుమానం వస్తోంది. ఎంతో కాలంగా ఎండనక, వాననక ఇక్కడే గుడిసెల్లో జీవనం సాగిస్తున్న అర్హులందరికీ డబుల్ డెబ్ రూం కేటాయించాలని కోరుతున్నారు.

## మెరుగైన నైపుణ్యానికి డ్యూటీ మీట్



**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో దొహదపడుతుందని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్ట్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామూనూర్ పీటీసీ వేదికగా ఎర్పాటుచేసిన రెండో తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్ట్, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సీఐడీ ఇంటిలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జీఆర్‌పి, ఐటీఅండ్‌టీ, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రోపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా వివిధ క్రీడలకు చెందిన డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేశారు. నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగిన విషయమన్నారు. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండో సారన్నారు. గతంలో 2008 ఇక్కడ మొదటి సారి డ్యూటీ మీట్ నిర్వహించామన్నారు. ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తొలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందన్నారు. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సీఐడీ డీఐజీ నారాయణ నాయక్, ఏసీపీ రాంరెడ్డి, డీసీపీలు అంకిత్‌కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, పీటీసీ ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## బీజేపీదే అధికారం

**రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పార్టీలో చేరిన యువ నాయకుడు నరేష్ నాయక్**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండల యువ నాయకుడు ధరావత్ నరేష్ నాయక్ బీజేపీలో చేరారు. డోర్నకల్ మండల కేంద్రం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగన పార్టీ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు కషాయం కండువ కప్పి ఆవ్వానించారు. ఆయనతో పాటు మాజీ డీఆర్యూసీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మైను పాషా కూడ బీజేపీలో చేరారు. మోడి నాయకత్వంలో తెలంగాణలో అధికారం చేప్పటబోతున్నామని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ముఖ్యంగా యువతకు సముచిత స్థానం కల్పిస్తామని హామి ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మానుకోట ప్రాంత ప్రజలు బీజేపీని ఆదరించి అత్యధిక సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు మున్సిపల్ చైర్మన్ స్థానాలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మరావు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ఎడ్ల అశోక్ రెడ్డి, యాప సీతయ్య, వైవీ రావు, మహేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మినారాయణ వ్యాస్, రాయల రాంబాబు, మైనార్టీ జిల్లా ఆధ్యక్షులు రహెమాన్, మండలాధ్యక్షులు గణేష్ నాయక్, బాసాని నణేష్, పవన్ కళ్యాణ్, హనుమంతు, రవి, కడవాండ్ల వెంకన్న, అశోక్, సురేష్, రమా, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభాలకు ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలే పరిష్కారం

- ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ సీఈవో గడ్డం భాస్కర్
- ఘనంగా మిల్టన్ ఫ్రైడ్‌మాన్ జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత మిల్టన్ ఫ్రైడ్‌మాన్ 113వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో ఆచార్య గడ్డం భాస్కర్ మాట్లాడుతూ, మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలు నేటికీ ఆర్థిక వ్యవస్థలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి, ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి ఫ్రైడ్‌మాన్ ద్రవ్యరాశి సిద్ధాంతం నేటికీ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. మిల్టన్ ఫ్రైడ్‌మాన్ ఒక అమెరికన్ ఆర్థికవేత్త. అతను 20వ శతాబ్దంలో ఆర్థిక శాస్త్రంపై గణనీయమైన ప్రభావాన్ని చూపారన్నారు. స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా వాదించిన ఆయన, ప్రభుత్వ నియంత్రణలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడ్డారని తెలిపారు. 1976లో ఆయనకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఇర్వింగ్ ఫిషర్, మార్షల్, కీన్స్ వంటి ఆర్థికవేత్తల ద్రవ్యరాశి సిద్ధాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఫ్రైడ్‌మాన్, "The Quantity Theory of Money – A Restatement" అనే తన వ్యాసంలో ఆధునిక ద్రవ్యవాదం గురించి వివరించారు. ద్రవ్యరాశి సిద్ధాంతం అనేది ద్రవ్య డిమాండ్ యొక్క సిద్ధాంతం మాత్రమేనని, దీనికి ఉత్పత్తి, ఆదాయం లేదా ధరలతో సంబంధం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యాన్ని వినిమయ మాధ్యమం కంటే సంపదగా పరిగణించడమే ప్రాథమికమని ఫ్రైడ్‌మాన్ వివరించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ద్రవ్య సరఫరాను నియంత్రించాలని ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయమైనవిగా భాస్కర్ ఉద్ఘాటించారు. మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలు, ముఖ్యంగా ద్రవ్యోల్బణం, ప్రభుత్వ జోక్యంపై ఆయన ఆలోచనలు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆయన ప్రతిపాదించిన ద్రవ్యవాదం (Monetarism) సిద్ధాంతం ప్రకారం, ద్రవ్యోల్బణం ఎల్లప్పుడూ డబ్బు సరఫరాలో పెరుగుదల వల్లే వస్తుంది. కాబట్టి, ప్రభుత్వాలు ద్రవ్య సరఫరాను నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయవచ్చని ఈ సిద్ధాంతం సూచిస్తుంది. ఆయన సిద్ధాంతాలు 1980ల నాటి ప్రభుత్వ విధానాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. అంతేకాకుండా, 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఫెడరల్ రిజర్వ్ అనుసరించిన ద్రవ్య విధానాన్ని కూడా ప్రభావితం చేశాయని గడ్డం భాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ఒడిదొడుకులను తట్టుకునేందుకు మేధావులు, విద్యార్థులు, పరిశోధకులు ప్రముఖ ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలపై లోతుగా అధ్యయనం చేయాలని ఆచార్య గడ్డం భాస్కర్ సూచించారు.ఈ జయంతి వేడుకలో ఎంఎన్ మూర్తి, సుభాష్ రెడ్డి టి. శ్రీనివాస్, నాగరాజు, వివేకానంద తదితులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్ వేతనాల పెంపు హర్షనీయం

- ఎన్ హెచ్ఎం నేతలు నర్సింహ్మ, రామ రాజేష్ ఖన్నా

**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ వేతనాలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీ స్వాగతించింది. తమ పోరాటాల ఫలితంగానే ఈ వేతన పెంపు సాధ్యమైందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నర్సింహ, నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, బస్తీ దవాఖానాల్లో సుమారు 500 మంది సపోర్టింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంతవరకు వారికి కేవలం రూ. 8,800 వేతనం మాత్రమే లభించేదని, ఇప్పుడు జీవో నంబర్ 60 ప్రకారం వారి వేతనాన్ని రూ. 15,600కు పెంచడం అభినందనీయమని అన్నారు. బస్తీ దవాఖానాలు విజయవంతంగా నడవడంలో సపోర్టింగ్ స్టాఫ్ పాత్ర ఎంతో కీలకమని, వేతనాలు పెంచడం వల్ల వారు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఏర్పడిందని నాయకులు చెప్పారు. గత ప్రభుత్వం పీఆర్సీ విడుదల చేసినప్పుడు జీవో నంబర్ 60ని తీసుకువచ్చిందని, అయితే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను






పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పీఆర్సీలో కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేసి న్యాయం చేయాలని వారు కోరారు. వేతనాలు పెంచినందుకు ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వానికి, సీపీఓ పద్మజకు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యా, వైద్యానికి పెద్దపీట

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, దామెర:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యతనచ్చి దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో రూ. 20 లక్షల ఎన్ హెచ్ఎం నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆరోగ్య ఉప కేంద్రం) ను గురువారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కూడా పాల్గొన్నారు. అంతకుముందు, వనమహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తోందని ఆయన అన్నారు. పల్లె దవాఖానాల్లో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లి కుటుంబాలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని ఆయన కోరారు. గత పాలకుల దోపిడీ వల్ల అధిక ఆదాయం ఉన్న రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని ఆయన ఆరోపించారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని భరోసా



ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు, వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే, పేదలకు వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందిస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న ప్రతికూల ఆలోచన తొలగిపోయేలా అన్ని వసతులతో పాఠశాలలను అభివృద్ధి చేశామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులు, పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏం చేసింది, ఏం చేయబోతుంది అనేది ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

# మహిళల భద్రతపై ప్రభుత్వం రాజీపడదు

- ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 6వ డివిజన్ లష్కర్ బజార్‌లో నూతనంగా నిర్మించిన సఖి వన్ స్టాప్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుందన్నారు. మహిళల హక్కులను కాపాడటానికి ఇది ఒక శక్తివంతమైన వేదిక అవుతుందని పేర్కొంటూ, మహిళలు ఈ కేంద్రాన్ని ధైర్యంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యేలు, మేయర్ కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించి, సిబ్బందిని అభినందించారు. మహిళలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం వారి రక్షణ విషయంలో రాజీ పడదని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలా అనుకూల వాతావరణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మటి



**వరంగల్ వాయిస్, పరకాల:** మొగుళ్లపల్లి మండలం, అకెనపల్లి గ్రామానికి చెందిన వెటర్నరీ డాక్టర్ బండి కిరణ్ ఇటీవల బాత్రూంలో జారిపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. గురువారం టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కిరణ్ తండ్రి బండి సుదర్శన్ గౌడ్ తో మాట్లాడి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దొమ్మటి సాంబయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. వీరిలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జ రమేష్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు వంగ మహేష్, పుల్యా ల గాంధీ, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, ఎస్సీ సెల్ చైర్మన్ డబ్బేడ్ రమేష్, రాఘవులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మడికొండ శ్రీను, మాజీ ఎంపీటీసీ కోర్నేలు, బొచ్చు రవి, గోనాద్, సిలువేరు రాఘవ, దసరాపు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**వరంగల్ వాయిస్, శాయంపేట:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నన్నెబోయిన తిరుపతి తెలిపారు. ఈ పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పెద్దకోడెపాక ఉన్నత పాఠశాల ఆవరణలో యూఎస్పీసీ పోరాట కార్యక్రమాల కరపత్రాన్ని ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం తిరుపతి మాట్లాడారు. ఈ నెల ఆగస్టు 5న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 23న హైదరాబాద్‌లోని రాష్ట్ర స్థాయిలో మహాధర్నా నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, జూలై 31, 2025

# సాయిబాబా మందిరంలో భక్తుల కిటకిట



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** శ్రావణమాసం మొదటి గురువారం సందర్భంగా హనుమకొండలోని సాయిబాబా మందిరం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కిషోర్ శర్మ, మణిశర్మ, చందుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, వేయిగండ్ల రమేష్ తదితరులు పర్యవేక్షించారు. మందిర ప్రాంగణంలో మేడికవర్ ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వివిధ పరీక్షలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది రాజు, సాయి తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన వెలిగేటి ఆదిరెడ్డి, పసునూటి మల్లయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. గురువారం మృతుల నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అంకుష్, మండల బీఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, రేవూరి సంపత్ రెడ్డి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, పెరుమాండ్ల భిక్షపతి, భాషా బోయిన పైడి, కొమ్ము కుమారస్వామి, నత్తి కర్ణాకర్, నాగేల్లి రాజు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూచిక బోర్డుల ఏర్పాటు




**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురువారం జరిగింది. ముఖ్యంగా ఆత్మకూరు సమీపంలోని దర్గా, పత్తిపాక క్రాస్ రోడ్డు, నీరుకుల్లా టర్నింగ్ పాయింట్, కటాక్షపూర్ బ్రిడ్జి వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ మాట్లాడుతూ, వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను, జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి పోలీసులు నిరంతరం వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించకూడదు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లకూడదని సీఐ సూచించారు. "భద్రత మీది, బాధ్యత మాది" అనే నినాదంతో పోలీసులు ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిద్దాం

## ◆ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల:** 420 దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఈ మోసాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పరకాలలో పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వార్డుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి పార్టీని మోసం చేసి వెళ్లిన వారికి తిరిగి చోటు ఉండదని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 5నుంచి పరకాల పట్టణంలో వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి ఐదు రోజుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు. ఆ తర్వాత పట్టణ కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ కమిటీల ఏర్పాటుకు ఇన్‌ఛార్జులుగా పరకాల మాజీ ఎంపీపీ నేతాని శ్రీనివాస్ రెడ్డి, సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నడికుడ మండల మాజీ రైతుబంధు



కన్వీనర్ సూదాటి వెంకటేశ్వర రావు, దామెర మండల పార్టీ అధ్యక్షులు గండు రాము మరియు పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నియమించారు.

### పరకాలలో గులాబీ జెండా ఎగురవేస్తాం..

పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కమిటీలు పనిచేసే విధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పార్టీలో అవకాశం రాని నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దని, అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అక్రమ కేసులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, తాను ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వే అని, బేషజాలకు పోకుండా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్



**వరంగల్ వాయిస్, శ్రీశైలం:** శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన గోపురం వద్ద వీరికి దేవస్థాన అధికారులు, పండితులు, సిబ్బంది వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం తర్వాత వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదని అన్నారు. అనంతరం మంత్రి జూపల్లితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శ్రీశైలం డ్యామ్‌లో బోటు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధిపై మంత్రితో చర్చించారు. పర్యాటక అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, పర్యాటక ప్రదేశాల అభివృద్ధి వంటి అంశాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు, శ్రీశైలంలో అఖిల భారత వెలమ సంక్షేమ భవన్‌ను మంత్రితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి, అక్కడ జరిగిన సభలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట




**వరంగల్ వాయిస్, పరకాల:** దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మండలం, నాగారం గ్రామానికి చెందిన మాచబోయిన ఓదేమ్మ అనే దివ్యాంగురాలికి ఆయన వీల్‌చైర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని కొనియాడారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు

# బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కుట్ర

## ◆ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో అందులో 10 శాతం మైనార్టీలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. మతపరమైన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులతో ఆయన సమావేశం అయ్యారు. ఆ తర్వాత పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన రూ. 15,000 రైతు బంధు, సంపూర్ణ రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం యూరియా ఇస్తుంటే, కాంగ్రెస్ నేతలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని, ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ అమలు చేయడం లేదని విమర్శించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాకుండా, 'అత్తారింటికి దారేది' సినిమాలో బ్రహ్మానందంకు ఇచ్చినట్లుగా భాస్కర్ అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణకు కోచ్ ఫ్యాక్టరీ, జాతీయ రహదారులు వంటి అనేక పథకాలను కేంద్రం ఇచ్చిందని, రాబోయే రోజుల్లో 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

● బీజేపీ నేత కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పరకాల ఎమ్మెల్యే, ఎన్నికల జిల్లా కన్వీనర్ డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరకాల రూరల్ మండల ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షుడు కాసగాని రాజ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల టౌన్ ఆఫీస్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎన్నికల ప్రబారీ గౌతమ్ రావు, ఎమ్మెల్యే కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంత్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 66 హామీలు, 420 మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్న విషయాన్ని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు మంజూరవుతున్నాయని, ఈ విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ప్రభారి బెజ్జంకి పూర్ణ చారి, మండల ఎన్నికల కన్వీనర్ లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవునూరి మేఘనాథ్, కొమ్మిడి మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జే.రాజేందర్ రావు, జీ.నరసయ్య, మండల కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్‌ఈఓ విద్యాసాగర్ రెడ్డికి సన్మానం



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి:** మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్‌ఈఓ) విద్యాసాగర్ రెడ్డి రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను కోర్నేలు, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శాలువలతో విద్యాసాగర్ రెడ్డిని సత్కరించి, అభినందనలు తెలిపారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 16 మందికి కోర్టు జరిమానాలు, జైలు శిక్షలు విధించింది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరుపరిచిన 16 మందిలో నలుగురికి జైలు శిక్ష పడింది. వారిలో గణపాక కిరణ్, ఈద వరుణ్, తిక్కస్వామి, భుజుగొండ్ల బాబు, శ్రీరాములు రమేష్ లకు మూడు రోజుల జైలు శిక్ష పడింది. వీరందరినీ హుజూరాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 11 మందికి మొత్తం రూ.11,800 జరిమానా విధించారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.సుజాత తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క వైద్య అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మంత్రి సీజనల్ వ్యాధులపై వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'నివారణ చికిత్స కంటే ఉత్తమం' అనే నినాదానికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. వైద్యులను దేవుళ్ళతో పోలుస్తూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులపై చికిత్సతో పాటు, గ్రామాల్లో యువకులతో కలిసి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు ఉదయాన్నే వైద్య సిబ్బంది వెళ్లి ఇంటింటి సర్వే చేసి, వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలి. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి సకాలంలో పరీక్షలు, మందులు అందించాలి. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ములుగులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డీసీహెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విపిన్ కుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా హరిప్రసాద్ పాత్ర చిరస్మరణీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు బూర హరిప్రసాద్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లాలోని కృష్ణ కాలనీలో ఉన్న ప్రభుత్వ సహాయక వెలంగిని ప్రాథమికోన్నత పాఠశాలలో హరిప్రసాద్ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బూర హరిప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు.సభలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ బూర హరిప్రసాద్ ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. హరిప్రసాద్ అంకితభావంతో చేసిన సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత కూడా ఆయన శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. పదవీ విరమణ పొందిన హరిప్రసాద్ మాట్లాడుతూ, తాను 28 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రభుత్వంతో పోరాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బూర హరిప్రసాద్ కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు:** జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్‌ను గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి యువ వైద్యులు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు. తాము పుట్టిన ప్రాంతంలోని ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆమె యువ డాక్టర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన ఏవీవీ విద్యార్థులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఈ నెల 29న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వరంగల్ ఏవీవీ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. షాట్ పుట్ విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న శనిగరపు లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం, ఎనిమిదవ తరగతి చదువుతున్న అడ్డూరి ఝాన్సీ తృతీయ స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులను ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, విజయలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, వసంత రాణి, అనూష, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని పెద్దాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో పరిష్కరించారు. గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి దృష్టికి ఈ సమస్యను ప్రిన్సిపాల్ దామెర అనిత తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, తన ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి రూ. 3.75 లక్షలు మంజూరు చేయించి, ప్రత్యేకంగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాలలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. పైప్‌లైన్ పనులను గురువారం ప్రారంభించగా, ప్రిన్సిపాల్ అనిత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్లిన ఏపీఎం శ్రీధర్ రెడ్డికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, శాయంపేట:** మండలంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా (ఏపీఎం) పనిచేస్తున్న కొప్పుల శ్రీధర్ రెడ్డి బదిలీపై ఏటూరునాగారం వెళ్తున్న సందర్భంగా మండల సమాఖ్య ఘనంగా సత్కరించింది. గురువారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీధర్ రెడ్డికి మండల సమాఖ్య పాలకవర్గం, గ్రామ సంఘాల సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు గడిపే సుమలత మాట్లాడుతూ బదిలీలు ఉద్యోగ జీవితంలో సహజమని అన్నారు. శ్రీధర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా శాయంపేట మండలంలో ఎనలేని సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఏ మండలంలో పనిచేసినా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సురేఖ మండల సమాఖ్య కార్యదర్శి అమ్మ వసంత, కోశాధికారి దాసరి కల్పనాదేవి, సీసీలు గాజుల కేదార్, గుర్రం విజయ్ కుమార్, దొమ్మటి ప్రభాకర్, బోట్ల హేమలత, అకౌంటెంట్ గోలి అనిత, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లకావత్ యాదగిరి పదవీ విరమణ సభ

## హాజరైన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లోని మాజీ టీఎన్జీఓస్ అధ్యక్షుడు, యూనివర్సిటీ డ్రైవర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన లకావత్ యాదగిరి సన్మాన సభ ఘనంగా జరిగింది. గురువారం కేయూ సెనేట్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యేలు ఇరువురు లకావత్ యాదగిరికి శాలువాలు కప్పి సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం

## మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు గోదావరి జలాలు చేరిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుడి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కిసర దిలీప్ రెడ్డి నవాబుపేట రిజర్వాయర్‌ను సందర్శించారు. గోదావరి జలాలకు పూలు, పసుపు, కుంకుమ చల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి, సీనియర్ నాయకులు నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నీలం మోహన్, బుర్రెడ్డి శ్రీలత రెడ్డి, నాయకులు సదానందం, బోట్ల భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు రాంపే రాజు, పొన్నాల బుచ్చిరెడ్డి, చిటకోరు సంపత్, భూషిగంపల ఆంజనేయులు, బండ రమేష్, సిద్దుగౌడ్, మైదాం ప్రభాకర్, అబ్బాస్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి మతోన్మాదులతోనే ప్రమాదం

## ● సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి




**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్:** పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని, యుద్ధోన్మాదులు, మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. 'ఆపరేషన్ కగార్'పై న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా సీపీఐ మహాసభల రెండో రోజు ఖిలా వరంగల్ మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తలసరి ఆదాయం పెరిగినా ప్రజల కొనుగోలు శక్తి, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధరలు ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు. మోదీ పాలనలో దేశ సంపద అంతా అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తుల వద్దే కేంద్రీకృతమైందని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి వందేళ్లు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర సీపీఐదని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. అధికారం లేకపోయినా ప్రజా ప్రయోజనాల కోసం నిలబడి ఉండడం వల్లనే పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్, వక్ఫ్ బిల్లు పేరుతో ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌ను రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. వీటి సాధన కోసం గ్రామ గ్రామాన సీపీఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పార్టీ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. తొలుత సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జయంత్ లాల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, పరకాల :** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్, శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు ఆర్.పి.జయంత్ లాల్ జన్మదిన వేడుకలను శివాజీ యువసేన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. శివాజీ యువసేన నాయకుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బ్లడ్ బ్యాంక్‌లో యువసేన నాయకులు రక్తదానం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు రూ. 150 విలువైన ఎగ్జామ్ ప్యాడ్, లాంగ్ నోట్ బుక్, రెండు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జయంత్ లాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తన వంతు సహాయంగా నగదు బహుమతి అందిస్తానని హామీ ఇచ్చారు. తన జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన శివాజీ యువసేన నాయకులకు, సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి, పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన నాయకులు వెనిశెట్టి రాజేష్, మరాఠి నర్సింగరావు, ఎండీ కాసీం, జిల్లాల రాజకుమార్, పున్నమి అశోక్, పున్నమి అర్జున, పున్నమానంద్, ఎం. శివప్రసాద్, బి.రాజు, సంగం రామకృష్ణ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మృతిపై ఎమ్మెల్యే నాగరాజు సంతాపం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల విశ్వ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు విశ్వ నివాసానికి వెళ్లి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేస్తున్న విశ్వ రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. విశ్వ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం

## ◆ ఎమ్మార్పీఎస్ నాయకుల హెచ్చరిక



**వరంగల్ వాయిస్, దామెర:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ హెచ్చరించారు. మండలంలోని లాదెళ్ల గ్రామంలో భరత్ మాదిగ అధ్యక్షతన, ఆకునూరి రాజు కుమార్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల ఆసరా పింఛన్లను రూ. 2,000 నుంచి రూ. 6,000 కు పెంచాలి. పింఛన్ల సాధన కోసం ఆగస్టు 13న హైదరాబాద్‌లో లక్షలాది మందితో నిర్వహించే మహా గర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ మహా గర్జన సభకు ముందు, ఈ నెల 7న హనుమకొండ జిల్లా కేంద్రంలో వికలాంగుల, చేయూత పింఛనుదారుల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. కాబట్టి ప్రతి గ్రామం నుంచి కనీసం 100 మంది హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల కమిటీ అధ్యక్షుడు ఎండి అన్వర్, ఉపాధ్యక్షుడు మాదాసి రవీందర్, కార్యదర్శులు ఎండి రహీం, సంఘాల కొమరయ్య, వృద్ధుల కమిటీ అధ్యక్షుడు లాదెళ్ల సాంబయ్య, ఉపాధ్యక్షుడు సంఘాల కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బండారి రాజమ్మ, వితంతువుల కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రాములు, ఉపాధ్యక్షురాలు జన్ను సౌందర్య, కార్యదర్శి హనుమకొండ రాజయ్య, నరగోని శుభముద్ర, తాళ్లపల్లి లక్ష్మి, గుడిసెల మొగిలి, ఆర్ముల రాజమ్మ, చింతం బొందమ్మ, కసబ్బు జల మల్లికాంబ, ఎడ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ అభిమానులకు పండగ

## ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్

వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు? ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా? అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండిరచలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.








## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ సైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో వార్ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



## మనమే కొట్టినాం.. రష్మిక ట్వీట్

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది.

## కింగడమ్‌ని మెచ్చుకున్న హిమాన్షు

### లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై



ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు.



# ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్

- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం
- అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సదయ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు, వారి కుటుంబాలకు ఇన్స్యూరెన్స్ చేయించి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రమాద బీమా నమోదు ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనేక కారణాల వల్ల హామీల అమలు కొంత ఆలస్యమైందన్నారు. ఆర్థిక పరమైన విషయాలు, ఇన్స్యూరెన్స్ కంపెనీలతో చర్చించటం, కమిటీలో ఏకాభిప్రాయం రావటం ఇలాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవటంతో ఆలస్యం జరిగిందని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం చేస్తున్న ఇన్స్యూరెన్స్ కు అదనంగా సహజ మరణానికి కూడా వర్తించేలా మరో ప్రత్యేక పాలసీ కోసం కమిటీలో చర్చించి ప్రకటన చేస్తామన్నారు. ఒకరిద్దరు సభ్యత్వం లేని వ్యక్తులు తమ కమిటీపై బురదజల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము పట్టించుకోబోమని, హద్దు దాటి ప్రవర్తిస్తే వారికి కర్రుకాల్చివాత పెట్టేందుకు కలసిరావాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యులకు మేలు చేసే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి లక్ష్మణ్ రావు సభ్యులకు పాలసీ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల బాధ్యులు గాడిపెల్లి మధు, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, కోరుకొప్పుల నరేందర్, మట్ట దుర్గాప్రసాద్, గడ్డం కేశవమూర్తి, బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, సంగోజు రవి, సామల సూర్యప్రకాశ్, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్ రావు, రవి, రాజేందర్, మెండు రవీందర్, షఫీ, నాగరాజు, చెరుకు వేణుప్రసాద్, బండి పర్వతాలు, విజయ్ కుమార్, హరి, శ్రీధర్, సాల్మన్, వేముల సదానందం, కక్కెర్ల అనిల్ కుమార్, దాసరి ధనుంజయ్, పాషా, ప్రసాదరెడ్డి, రాజు, ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, పొడిచెట్టి విష్ణువర్ధన్, బూర్ల నరేందర్, వలిశెట్టి సుధాకర్, వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా, బాలవారి విజయ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన





**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. గురువారం హనుమకొండ ఏసియన్ మాల్ సమీపంలోని రెండు పడక గదుల సమూహం, వరంగల్ 35 వ డివిజన్ పుప్పాలగుట్ట వాటర్ ట్యాంక్ ప్రాంతంలో శానిటేషన్, అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాలు, చింతల్ బ్రిడ్జి ప్రాంతంలోని ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలన్నారు. 35వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతంలో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణ తీరుతో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా? రెండు పూటలు అందించాలా? అని అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా?అంటూ ప్రశ్నించారు. ఇదే ప్రాంతంలో అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సమూహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించాలని సీఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, డీఈలు రాజ్ కుమార్, రంగారావు, ఏఈ హబీబ్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### లే ఔట్ స్థలం పరిశీలన..

ఉనికి చెర్లలోని కుడా లే ఔట్ స్థలాన్ని కమిషనర్, కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణ ప్రతిపాదిత స్థలానికి చెందిన ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పలు సూచనలు చేశారు.

# స్మార్ట్ సిటీ మిషన్ విస్తరణ లేదు

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు సమాధానం చెప్పిన కేంద్రం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో స్మార్ట్ సిటీ మిషన్ (ఎస్‌సీఎం) కొనసాగించే అవకాశాలు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 2025 మార్చి 31తో ఈ మిషన్ ముగిసిందని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి టోఖన్ సాహూ వెల్లడించారు. లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు ప్రతిస్పందనగా కేంద్ర మంత్రి ఈ విషయం తెలియజేశారు. 2026 జూన్ వరకు గ్రేటర్ వరంగల్, కరీంనగర్‌లను స్మార్ట్ సిటీ మిషన్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించిందా? ఈ నగరాల్లో అమలవుతున్న మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, వాటిలో పూర్తయినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని.. వాటి వ్యయ వివరాలు వంటి అంశాలపై డాక్టర్ కడియం కావ్య సమాచారం కోరారు. దీనికి స్పందనగా మంత్రి టోఖన్ సాహూ ఇప్పటికే మిషన్ ముగిసినందున కొత్త నగరాలను చేర్చే అవకాశమే లేదన్నారు. అలాగే, మిగిలిన నగరాల్లో ప్రాజెక్టుల పూర్తి కోసం సమయాన్ని పొడిగించే అంశం ప్రస్తుతం పరిశీలనలో లేదని పేర్కొన్నారు. ఈ ప్రకటన నేపథ్యంలో గ్రేటర్ వరంగల్, కరీంనగర్ నగరాల మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అనిశ్చితి నెలకొంది.

# బాలుడి గొంతు కోసిన దుండగులు

- మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఘటన

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి నిద్రిస్తున్న ఏడేళ్ల బాలుడిపై కత్తితో దాడి చేసిన సంఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన చెందిన ఉపేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రించారు. ఈ క్రమంలో తెల్లవారుజాము 3 గంటల ప్రాంతంలో తండ్రితో కలిసి నిద్రిస్తున్న ఉపేందర్ కుమారుడిపై దుండగులు కత్తితో దాడి చేసి మెడను కోసి అక్కడినుంచి పరారయ్యారు. దీన్ని గమనించిన బాలుడి నానమ్మ ఇంట్లో వారిని నిద్ర లేపారు. రక్తస్రావం అవుతున్న బాలుడిని స్థానిక వైద్యుడి వద్ద ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు ప్రమాదం లేదని తెలిపారు. ఈ దంపతుల చిన్న కుమారుడు గతంలో నీటి గుంటలో పడి మృతి చెందగా ఇప్పుడు పెద్ద కుమారుడిపై దాడి జరగడం ఆందోళన కలిగిస్తోంది. తెల్లవారుజామున ఒక కారు గ్రామంలో తిరగడం గ్రామస్తులను చూసి ఆగంతకులు కారులో పరారు కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



# ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

- కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను ఆమె సందర్శించారు. ఈ కీర్యక్రమంలో డీఆర్ డీఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com